అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 పేజీలు : 04

జగన్ పాలనలో సీమకు తీరని ద్రోహం..!

- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ ధ్వజం

అనంతపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వేగవంతంగా జరుగుతున్న సాగునీటి ప్రాజెక్టు పనులను వైకాపా ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసి ప్రజలకు తీరని ద్రోహం చేసిందని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ప్రసంగానికి గురువారం ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ద్రోహానికి ఒడిగట్టిందన్నారు. ముఖ్యంగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను ఎక్కడివక్కడ ఆపివేసిందన్నారు. 2014-19 మధ్యన చంద్రబాబు ప్రభుత్వం సుమారు రూ.14 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు వెచ్చించిందని గుర్తు చేశారు. అదేవిధంగా గడిచిన 20నెలల్లో కూటమి ప్రభుత్వం మరో రూ.8 వేల కోట్లు వ్యయం చేసిందన్నారు. చంద్రబాబు పాలనలో ఆరున్నరేళ్లలో రాయలసీమకి సుమారు రూ.22,195 కోట్లు ఖర్చు చేయగా, జగన్ రెడ్డి ప్రభుత్వం కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే వ్యయం చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని బట్టి సీమ ప్రాజెక్టులపై ఎవరికి చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని వివరించారు. సీమ సాగునీటి ప్రాజెక్టులకు స్వర్గీయ నందమూరి తారక రామారావు వేసిన పునాదులపై చంద్రబాబు ప్రభుత్వం పటిష్టమైన నిర్మాణాలు చేపడుతూ వాటికి జలకళ తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రినీవా ప్రాజెక్టులు సీమ దిశ, దిశను మార్చేస్తున్నాయన్నారు. చంద్రబాబు నాయుడుకు రాయలసీమ గడ్డపై ఉన్న ప్రేమ, అభిమానం వల్లే ఈ ప్రాజెక్టులన్ని వేగవంతమయ్యాయన్నారు. సీమ ప్రజలపై ఎవరికి నిజమైన ప్రేమ, అభిమానం ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. హంద్రినీవా ద్వారా అనేక జలాశయాలు నేడు జలకళను సంతరించుకున్నాయన్నారు. జీడిపల్లి తో పాటు గొల్లపల్లి, చెర్లోపల్లి, బ్రాహ్మణపల్లి తదితర ప్రాజెక్టులు కళకళ లాడుతున్నాయన్నారు. వైకాపా ప్రభుత్వం అప్పట్లో రాష్ట్రంలో సుమారు 200 ప్రాజెక్టులను ఆపివేయగా అందులో 102 ప్రాజెక్టులు రాయల సీమలోనే ఉన్నాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటన్నింటిని దశల వారీగా పునఃప్రారంభిస్తోందన్నారు. జీడిపల్లి

మిగతా 3లో...

ఇన్‌ఛార్జ్ కమిషనర్‌కు సమస్యల సవాళ్ళు..!!

- పారిశుద్ధ్యం అస్తవ్యస్తం, సక్రమంగా జరగని నీటి సరఫరా
- మౌళిక సదుపాయాలకు నోచుకోని శివారు కాలనీలు
- యధేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు
- ప్రధాన రహదారి ఆక్రమణలు, ట్రాఫిక్‌కు అంతరాయం
- అధికారుల మధ్య లోపించిన సమన్వయం

గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

గుంతకల్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ లక్ష్మీదేవికి పలు సమస్యలు సవాళ్లు వినురుతున్నాయి. గత కమిషనర్ ప్రణాళిక బద్ధంగా పనిచేయకపోవడంతో పట్టణ సమస్యలు పడకేశాయి. సిబ్బంది కొరతతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. అదనంగా తీసుకున్న తాత్కాలిక సిబ్బంది సగం మందికి పైగా పని చేయకపోవడంతో సమస్య జఠిలమైంది. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన నైట్ శానిటేషన్ కూడా తూతూ మంత్రంగా చేస్తుండడంతో పారిశుద్ధ్యం పడకేసింది. ముగ్గురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు గాను ఒక్కరే పనిచేస్తున్నారు. ఆయన కూడా కార్మికులను సమన్వయం చేసుకోలేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. అలాగే పలు కాలనీల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా శివారు కాలనీలు కనీస మౌళిక వసతులకు నోచుకోవడం లేదు. తాగునీరు, వీధిదీపాలు, రోడ్లు, డ్రైనేజీలు లేక ఆయా కాలనీల ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. మున్సిపల్ సాధారణ నిధులు దాదాపు 2.20కోట్లు (ఆర్‌యుబి) రైల్వే అండర్ బ్రిడ్జికి మళ్ళించడంతో ఖజానా ఖాళీ అయింది. దీంతో అభివృద్ధి పనులు చేపట్టాలంటే నిధులు కొరత వెక్కిరిస్తోంది. కొత్త అభివృద్ధి పనుల సంగతి పక్కన పెడితే, చేసిన పనులకు బిల్లులు రాక గుత్తేదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రాపర్టీ ట్యాక్స్, నీటి పన్ను నిక్కచ్చిగా వసూలు చేయాల్సి ఉంది. పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించి, విక్రయదారులకు జరిమానాలు విధించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అలాగే ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదు. పట్టణ ప్రధాన రహదారి ఆక్రమణలకు గురి కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ప్రధానంగా కౌన్సిల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభివృద్ధి పనులు చేయకపోతే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యే ప్రమాదం ఉంది. దీంతో అధికార పక్షం ఇరుకున పడే అవకాశం లేకపోలేదు. ఇదిలా ఉండగా ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న లక్ష్మీదేవి గతంలో గుత్తి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. అంతేకాకుండా ఇక్కడ ఏడాది కాలంగా అసిస్టెంట్ కమిషనర్‌గా ఉండడంతో పట్టణ సమస్యలపై ఆమెకు సమగ్ర అవగాహన ఉంది. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి సెక్షన్ నుండి వారానికి ఒకసారి సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ప్రధాన సమస్యలను గుర్తించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని అంతర్గతంగా హెచ్చరికలు పంపింది. ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం, డీసీఎం, మంత్రులతో బాలయ్య భేటీ

- హిందూపురం అభివృద్ధి నిధులపై సమీక్ష
- డిసీఎం కార్యాలయం నుంచి కలెక్టర్‌కు ఫోన్ అసెంబ్లీ సమావేశాల్లో బాలకృష్ణ

హిందూపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

పవన్‌తో చర్చిస్తున్న బాలయ్య

హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి పనులు, నిధుల విడుదల అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం సమావేశ మయ్యారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు బాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో సీఎం ఛాంబర్ లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో బాలయ్య భేటీ అయ్యారు. ప్రధానంగా టేకులోడు ఇండస్ట్రియల్ ప్రాంతంగా మోలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని సీఎం బాలయ్య కోరారు. బెంగళూరు హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ పక్కన ఉన్న ఈ ప్రాంతంలో వసతులు కల్పిస్తే పరిశ్రమలు వస్తాయని వివరించారు. అదేవిధంగా హంద్రీ నీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేసే అంశం కూడా మాట్లాడారు. సోమందేపల్లి నుంచి తూముకుంట చెక్పోస్ట్ వరకు 4 లైన్ల జాతీయ రహదారి ఏర్పాటు అంశం ప్రస్తావించగా పిపిపి మోడల్ లో చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిసింది. కాగా అంతకుముందు ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు మంత్రులతో బాలకృష్ణ సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎంతో సమావేశమైన బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్, అటవీ శాఖ నుంచి నిధులు అధికంగా ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా సురప్పకుంట లో ఏకో పార్క్ అభివృద్ధికి నిధులు త్వరగా విడుదల చేయాలని పవన్ తో కోరగా అందుకు స్పందించిన డిప్యూటీ సీఎం వెంటనే ఎకో పార్క్ కు సంబంధించిన నివేదికలు తెప్పించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే సోమందేపల్లి నుంచి తూముకుంట వరకు నాలుగు వరుసులు రహదారి ఏర్పాటు కు సంబంధించి ఆర్ అండ్ బి రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో సమావేశమై వెంటనే పనులు ప్రారంభించెల చూడాలన్నారు. దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరగా చెపట్టాలని కోరారు. అలాగే చిలమత్తూరు మండలం టేకులోడు వద్ద పారిశ్రామిక వాడ అభివృద్ధికి పరిశ్రమలు త్వరగా వచ్చేలా చూడాలని ఆ శాఖ మంత్రి టీజీ భరత్ ను కోరారు. గొల్లపల్లి నుంచి మడకశిరకి వెళ్లే హంద్రీనివా మడకశిర బ్రాంచ్ కెనాల్ కాలవను వెడల్పు చేయడానికి నిధులు త్వరగా ఇవ్వాలని మంత్రి రామనాయుడుకు నివేదించారు. అలాగే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో సమావేశమై హిందూపురం మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణంకు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. సీఎం ను ఎమ్మెల్యే కలిసిన సమయంలో పి ఎ వీరయ్య పాల్గొన్నారు. మంత్రులను ఎమ్మెల్యే కలిసిన సమయంలో నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పి ఏ వీరయ్య ఉన్నారు. డిసీఎం ఆఫీస్ నుంచి కలెక్టర్ కు ఫోన్ పవన్ కళ్యాణ్ తో బాలయ్య భేటీ అయిన వెంటనే డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి జిల్లా అధికారులకు ఫోన్ చేసి హిందూపురం నియోజకవర్గ సంబంధించిన పంచాయతీరాజ్, అటవీ శాఖ సంబంధించిన పనులపై ఆరా తీశారు.

దేవాదాయం..పరాధీనం..!

- దేవుడి భూముల్లో దెయ్యాల పాగా..!
- కర్పూరంలా కరిగిపోతున్న దేవుని భూములు..!
- 2016 నుంచి చెవికెక్కించుకోని రెవెన్యూ శాఖ
- 57 మంది చేతిలో 152.78 ఎకరాల భూములు బందీ.

చెన్నకేశవస్వామి మూలవిరాట్

2018లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టిన అప్పటి డీసీ

యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఎవరికైనా కష్టమొస్తే ఆ కష్టాలను తీర్చమని, చల్లగా చూడమని ఆ దేవుడి దగ్గరికి వెళ్లి చెప్పుకుంటాం. అలాంటిది ఆ దేవుడికే కష్టమొస్తే ఆయన ఎవరికి చెప్పుకోవాలి. ముమ్మాటికీ ఇది నిజం. అందరినీ కాపాడే ఆ దేవుడు తన భూములను కాపాడుకోలేకపోతున్నాడు. ఆ దేవదేవుడి ఆలనా పాలనా చూసేందుకు దాతలు సహృదయంతో వందల ఎకరాలను ఇచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. భూపదేపాలకు ఎలాంటి లోటు రాకుండా ఉండాలని సంకల్పించారు. వీటి పర్యవేక్షణను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అధికారగణం కళ్లు మూసుకొని పనిచేస్తుండటంతో దేవుడి భూముల్లో దెయ్యాలు పాగా వేస్తున్నాయి. పేదోడికి గూడు కల్పించడానికి సెంటు స్థలం ఇవ్వాలంటేనే కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిప్పుకునే అధికారులు వందల ఎకరాల ఆలయ భూములను ఆక్రమణదారులకు అప్పనంగా అప్పగించేశారు. 333.15 ఎకరాల ఆలయానికి కౌలు ద్వారా వస్తున్న ఆదాయం కేవలం రూ. 45 వేలు అంటే పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. రెవెన్యూ, దేవదాయ శాఖల సమన్వయ లేమి ఆక్రమణలకు ఆజ్యం పోస్తోంది. కర్పూరంలా కరిగిపోతున్న ఆలయ భూములతో దేవాదాయం పరాధీనమవుతుండటంతో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలకు భక్తుల చందాల మీద ఆధారపడాల్సి వస్తోంది.

దేవుడు 'సిరి' గలవాడే..!

స్థానిక లక్ష్మీ చెన్నకేశవస్వామి స్థిర, చరాస్థుల్లో సిరి గలవాడే. ఆలయానికి ఉన్న 339.15 ఎకరాల భూమిని ఎకరం రూ. 5 వేలు కౌలుకిచ్చినా ఏడాదికి రూ. 16 లక్షలు ఆదాయం వస్తుంది. ఇక ఆయన ఖాతాలో 60 తులాల బంగారు, 18.6 కిలోల వెండి ఉంది. ఆయల వాణిజ్య గదుల సముదాయం ద్వారా ఏడాదికి దాదాపు రూ. 12 లక్షలు వస్తోంది. ఆ దేవుడు ఇంత ధనవంతుడైనా ప్రతి ఏటా ఉత్సవాల నిర్వహణకు రూ. 20 లక్షలకు పైగా చందాలు వసూలు చేయాల్సి వస్తోంది. ఎందుకంటే

మిగతా 3లో...

దేవాలయాల్లో ముందస్తు ప్రణాళికలు

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

- బ్రహ్మోత్సవాల సమయంలో సమన్వయం పాటించాలి
- బ్యారికెడింగ్, సీసీటీవీ ల ఏర్పాటుతో పక్కాగా ఏర్పాట్లు ఉండాలి.

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్పీ పి .జగదీష్

అనంతపురము కలెక్టరేట్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

బ్రహ్మోత్సవాలు, జాతరలు, పర్వదినాల్లో దేవాలయాల్లో ఎక్కువ మంది ప్రజలు గుమిగూడె అవకాశం ఉన్న సందర్భాల్లో ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని పోలీస్, రెవెన్యూ, ఫైర్, శానిటేషన్ తదితర యంత్రాంగానికి తెలిపి సమన్వయం చేసుకొని నిర్వహించాల్సి ఉంటుందని, పూర్తి బాధ్యతగా దేవాదాయ శాఖ, మైనారిటీ సంబంధిత అధికారులు వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మరియు ఎస్పీ జగదీష్ సంయుక్తంగా పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో ముఖ్యమైన పండుగలు, బ్రహ్మోత్సవాల్లో గతంలో కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నవి అని అన్నారు. ప్రణాళిక లోపం కారణంగా కొన్నిసార్లు తొక్కిసలాట జరగడం, సామాన్య భక్తులకు అందుతున్న సేవల్లో అలసత్వం చోటు చేసుకోవడం వలన భక్తుల ఆందోళన చెంది గందర గోల పరిస్థితులు తల ఎత్తుతున్నాయని, అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరగనున్న శివరాత్రి పర్వదిన సందర్భంగా ఎక్కువ మంది గతంలో దర్శించుకున్న భక్తుల సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ముస్లిం మైనారిటీ సోదరులు, హిందూ భక్తులు మత సామరస్యంతో ఉండేలా ప్రజలు, అధికారులు ఎలాంటి అలసత్వం దేవాదాయ శాఖ, మైనారిటీ శాఖ నుండి ఉండరాదని, సమాచార మార్పిడి త్వరితగతిన పోలీస్, రెవెన్యూ, సంబంధిత అధికారులు చేర్చేలా ఏర్పాటు ఉండాలని అన్నారు. ఇలాంటి బ్రహ్మోత్సవాలు, జాతరలు, పర్వదినాల్లో ఎక్కువ మంది ప్రజలు గుమిగూడె అవకాశం ఉన్న సందర్భాల్లో ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని పోలీస్, రెవెన్యూ, ఫైర్, శానిటేషన్ తదితర యంత్రాంగానికి తెలిపి సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని, పూర్తి బాధ్యతగా దేవాదాయ శాఖ అధికారులు వ్యవహరించాలని అన్నారు. ఎక్కడ అవసరమైతే అక్కడ బ్యారికెడింగ్, క్యూ లైన్ మేనేజ్మెంట్, సీసీ కెమెరాల ఏర్పాటు వాటిని పోలీస్ వారికి అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ భక్తులు లోపలికి, బయటికి వెళ్ళే మార్గాలను రద్దీ ఎక్కువగా ఉండి తొక్కిసలాట జరుగకుండా ఫ్రీ గా క్యూ లైన్ కదిలేలా సక్రమంగా ఏర్పాటు నిర్వహణ ఉండాలని అన్నారు. త్రాగునీరు ఏర్పాటు, బ్యారికెడింగ్ పక్కాగా ఉండాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు ఉండాలని సూచించారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ రథోత్సవం జరిగే వాటికి ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్నామని, కలెక్టర్ ఎస్పీ సూచించిన అంశాలను తప్పక అమలు చేస్తామని అన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆయా పుణ్యక్షేత్రాల్లో జరిగే ధార్మిక కార్యక్రమాల్లో కనీస సదుపాయాలు ఉండే విధంగా ముందస్తుగా సరైన ప్రణాళిక చర్యలు తీసుకునే విధంగా దేవాదాయ ,మైనారిటీ, క్రిస్టియన్ సమాజ యాజమాన్య సంస్థలకు సూచించడంతో పాటు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఆదేశాలను అమలు చేస్తూ పర్యవేక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ దేవాలయాల ఎండోమెంట్ అధికారులు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా పింఛన్లు మంజూరు చేయకపోగా 5 లక్షల పింఛన్లు తొలగించారు..!

మండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

- కొత్త పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగ, వితంతులు ఎదురు చూస్తున్నారు
- జగన్ ప్రభుత్వంలో 64 లక్షలున్న పింఛన్లు, నేడు 59 లక్షలకు కుదించారు
- మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుండగా ఒక్కటంటే ఒక్కటి కొత్త పింఛన్ మంజూరు చేయకపోగా 5 లక్షలకుపైగా పింఛన్లను వివిధ కారణాల పేరుతో తొలగించారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. గురువారం వై.శివరామిరెడ్డి శాసన మండలిలో మాట్లాడారు. ఏ ప్రభుత్వ అధికారంలో ఉన్నా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, ఏవిధమైన ఆధారంలేని వారికి చేయూతనివ్వాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టే సమయంలో రాష్ట్రంలో 39 లక్షల సామాజిక భద్రత పింఛన్లు ఉంటే నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వాటి సంఖ్యను 66.34 లక్షలకు పెంచారన్నారు. కూటమి ప్రభుత్వంలో పింఛన్ల సంఖ్య పెరగాల్సిపోయి దాదాపు 5 లక్షల పింఛన్లను తొలగించి లక్ష మంది వికలాంగుల పింఛన్లను గాల్లో పెట్టారన్నారు. వికలాంగులు రోడ్డెక్కి న్యాయం కోసం పోరాడే పరిస్థితి తెచ్చారన్నారు. ఈ ప్రభుత్వం పింఛన్ తీసుకొంటున్న భర్త చనిపోతే భార్యకు ఫించన్ ఇస్తోంది తప్ప కొత్తగా వితంతువులకు పింఛన్ మంజూరు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు మాత్రం విపరీతంగా పెరిగిపోతుండగా కొత్త పింఛన్లు మాత్రం మంజూరు చేయడం లేదన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 6 నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు అయ్యేవని దాదాపు రెండు సంవత్సరాల కాలంలో కొత్తగా ఈ కూటమి ప్రభుత్వం ఒక్క పింఛన్ కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. పైగా తాము పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచామని గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. 50 సంవత్సరాకే పింఛన్ ఇస్తామన్న హామీ ఏమైందో ప్రభుత్వ పెద్దలు చెప్పడం లేదని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రశ్నించారు.

రెసిడెన్షియల్ శిక్షణకు టీచర్లు లేరు..!

- 6380 వేలు మంది పదవ తరగతి విద్యార్థులకు రెసిడెన్షియల్ శిక్షణ
- శిక్షణ తరగతులు బాలికలకు కేజీబీవీల్లో, బాలురులకు హాస్టల్స్ లోనే
- హాస్టల్స్‌లో జాయిన్ అయిన విద్యార్థులకు టీచర్లు లేక బోధన లేదు
- ఇప్పటి వరకు టీచర్లను కేటాయించక పోవడమే కారణం
- ఈనెల 10 నుండి ప్రారంభమైన రెసిడెన్షియల్ శిక్షణ ఇప్పటికీ కేవలం 767 మంది విద్యార్థులు మాత్రమే జాయిన్
- మిగిలిన వారిని జాయిన్ చేపించడానికి కుస్తీ పడుతున్న ఎంఈఓలు, హెచ్ఎంలు

ఎస్సీ బాయ్స్ హాస్టల్స్ లో పదో తరగతి విద్యార్థులను జాయిన్ చేపిస్తున్న ఎంఈఓలు, హెచ్ఎంలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే చదువులో వెనుకబడిన సి,డి గ్రేడ్ విద్యార్థులను గుర్తించి నెల రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అయితే బాలికలకు స్థానిక కేజీబీవీల్లో... బాలురులకు హాస్టల్స్ లోనే. అయితే హాస్టల్స్ కు ఇప్పటివరకు విద్యాశాఖ అధికారులు టీచర్లను కేటాయించకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లాలో

మిగతా 3లో...

ఎన్నిసార్లు చెప్పినా వినకపోతే ఎలా?

- సమయపాలన పాటించాలని తెలియదా?
- విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు
- హెచ్ఓడీలను హెచ్చరించిన ప్రిన్సిపల్ పద్మశ్రీ
- నేడు ఆర్ట్స్ కళాశాలకు ఆర్జెడి రాక?

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో పనిచేస్తున్న కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ సమయ పాలన పాటించకుండా, క్లాసులు చెప్పకుండా ఎఫ్ఆర్ఎస్ వేసి బయటికి వెళ్ళిపోతున్నాడంపై గురువారం వార్త దినపత్రికలో లక్ష్యల్లో జీతాలు... విధుల్లో నిర్లక్ష్యం...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. దీంతో ఉన్నత విద్యాశాఖ ఆర్జెడి జ్ఞానేశ్వర్ స్పందించారు. దీనిపైన విచారణ చేసి నివేదిక అందజేయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ప్రిన్సిపల్ పద్మశ్రీ కూడా గురువారం ఉదయం అన్ని విభాగాల అధిపతులతో తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. మీరు, మీ లెక్చరర్స్ సమయ పాలన పాటించాలని, ప్రతిరోజు సమయానికి డ్యూటీకి వచ్చి వచ్చి మీ క్లాసులు మీరే చెప్పాలని, ఎఫ్ ఆర్ ఎస్ వేసి వెళ్లిపోవడం మంచి పద్ధతి కాదని గతంలో ఎన్నిసార్లు చెప్పినా కూడా వినకపోతే ఎలా అని గట్టిగా ప్రశ్నించారు. ఎంతో పేరు ఉన్న కళాశాలకు కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ వలన చెడ్డపేరు రావడం బాధాకరంగా ఉందన్నారు. తాను కళాశాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నానని, లెక్చరర్స్ తప్పులను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేసుకోవాలని చెప్పుతున్నప్పటికీ మీరు వినకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇకనుంచి ప్రతిరోజు సమయపాలన పాటించాలని, మీ క్లాసులు మీరు చెప్పాలని, మీ క్లాసులను గెస్ట్ లెక్చరర్స్ తో చెప్పించకూడదన్నారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై విచారణ చేసి నివేదిక అందజేయాలని ఆర్జెడి ఆదేశాలు జారీ చేశారని, ఆర్జెడి ఆదేశాల మేరకు విచారణ చేసి నివేదికను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్జెడి జ్ఞానేశ్వర్ శుక్రవారం ఆర్ట్స్ కళాశాలకు వస్తున్నట్లు సమాచారం. ఆ కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ ఇకనుంచి అయినా సమయపాలన పాటించి, తమ క్లాసులను గెస్ట్ లెక్చరర్స్ తో కాకుండా వారే బోధిస్తారా? లేదా? అన్నది వేచి చూద్దాం.

కేంద్ర విధానాలపై అనంతలో కదం తొక్కిన కార్మికలోకం

అనంతపురం టవర్‌క్లాక్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక చట్టాలు, ఆర్థిక విధానాలపై కార్మిక అనంతపురం ప్రధాన వీధుల్లో గురువారం వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు ఎన్జీవో సంఘాలు అరుణ పతాకం చేత పట్టుకుని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హాయ నినాదాలు చేశారు. ఏఐటియుసి, సిఐటియు, ఏఐఎఫ్ టి యు, వైస్ ఆర్ టి యు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు, ఆర్‌టిసి, ఎల్ఐసి ఉద్యోగులు తదితర సంఘాల ఆధ్వర్యంలో గురువారం అనంతపురం జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ వద్ద జరిగిన ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన సభకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి,

మిగతా 4లో...

పాఠశాలకు 4 ఫ్యాన్లు అందించిన టీచర్

హిందూపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఫ్యాన్లు అందిస్తున్న దృశ్యం

పట్టణంలోని హస్నాబాద్ లో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ టీచర్‌గా పని చేస్తున్న లలిత తన సొంత డబ్బుతో పాఠశాలకు 4 ఫ్యాన్‌లు అందించారు. ఈమేరకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్‌కు అందజేశారు. ఉపాధ్యాయురాలి సేవా నిరతిపై సహచర ఉపాధ్యాయులు, ప్రశంసించారు.

దర్గా సమీపంలో ప్రమాదకర గుంత

వాహనదారులకు ముప్పు

కనేకల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రోడ్డు మధ్యలో ప్రమాదకర గుంత

కనేకల్ నుండి మాల్యం వెళ్లే దారిలో హగరి దాటిన తర్వాత దర్గా సమీపంలో గల రహదారి అడ్డంగా సుమారు రెండు అడుగుల లోతుతో పైప్ లైన్ గుంతను అలాగే వదిలేశారు. ఈ గుంత కారణంగా ఉదయం, రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంత కనిపించక పలువురు ప్రమాదాలకు గురైనట్లు స్థానికులు తెలిపారు.ప్రతిరోజూ ఈ దారిలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడున్న ప్రజలు, స్థానిక అధికారులు, ఆర్‌అండ్‌బీ రోడ్డు విభాగం సిబ్బంది గుంతను గమనిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలుతీసుకోలేదనివారువాపోతున్నారు .ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని మరమ్మతు చేసి ప్రమాదకరంగా ఉన్న గుంతను వెంటనే పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

-అనుమానం ఉన్న వ్యక్తుల ఇంటి ముందు శవంను పడేసిన బంధువులు- సమస్య పరిష్కారం అయ్యేంతవరకు శవంను తీయమన్న బంధువులు

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అనుమానితుల ఇంటి ముందు శవం వేసిన దృశ్యం

మృతి చెందిన వీరేశ్ ఫైల్ ఫోటో

పడమటి కోడి పల్లి గ్రామానికి చెందిన బోయ వీరేష్ 28 గత వారం రోజుల క్రితం పడమటి కోడిపల్లి బొబ్బర్లపల్లి గ్రామాల మధ్య అనుమానాస్పదంగా ముక్కు చెవుల నుండి రక్తం వచ్చి పడి ఉన్న వీరేశను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా గురువారం వీరేశ్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు మృతి చెందిన వీరేశను అదే గ్రామానికి చెందిన కొందరిపై అనుమానంతో అనుమానం ఉన్న వ్యక్తి ఇంటి ముందు శవంను ఉంచి బంధువుల ఆందోళన ఆందోళనకు దిగారు వీరేశ్ చావుకు కారణమైన వ్యక్తులను అరెస్ట్ చేసేంతవరకు మృతిచెందిన వీరేష్ శవంను తీయమని బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. వీరేశ్ చావుకు కారణమైన వ్యక్తులను అదుపులోకి తీసుకుంటామని ఎస్సై సాయికుమార్ తెలిపారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

కంబదూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఆలయ ప్రాంగణంలో భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై లోకేష్

కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను ఎస్సై లోకేష్ గురువారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, క్యూలైన్లు వంటి ప్రాంతాలను స్వయంగా తనిఖీ చేసి ఆలయ కమిటీ సభ్యులకు, పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాల పర్యవేక్షణ, మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్సై లోకేష్ వెల్లడించారు. భక్తులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని ఆయన కోరారు.

డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటి సోషల్ మీడియా పై జాతీయ సదస్సు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న పట్టణ సీఐ హరినాథ్

కళ్యాణ దుర్గం పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ హర్ష లత ఆధ్వర్యంలో గురువారం ఫైబర్ సెక్యూరిటీ సోషల్ మీడియాపై జాతీయ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఎస్ కే పి డిగ్రీ కళాశాల గుంతకల్ వారి పీఎం ఉష నిధుల సహాయంతో,బ్లాక్ బక్ ఎడ్యుకేషన్ సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ, సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగం" అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ హాజరై విద్యార్థులకు డిజిటల్ యుగంలో సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. విశిష్ట అతిథిగా సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మరియు బార్ కౌన్సిల్‌చైర్మన్ జి.పార్థసారథి పాల్గొని, సామాజికమాధ్యమాలను వినియోగించేటప్పుడు చట్టపరమైన పరిమితులు మరియు బాధ్యతలను విద్యార్థులకు తెలియజేశారు. సదస్సులో రిసోర్స్ పర్సన్‌గా అనంతపురం సైబర్ సెల్ టీం సభ్యులు సైబర్ సెక్యూరిటీ నిపుణులు జీవన్ సాయి పాల్గొని, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల రకాలపై, వాటిని ఎలా నివారించాలో, మరియు ఫిర్యాదు చేసే విధానంపై సమగ్రంగా వివరించారు. యువత స్మార్ట్‌ఫోన్ల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.అదేవిదంగా మరో సోషల్ మీడియా నిపుణులు మెర్సీ హెలెన్ గారు మాట్లాడుతూ యువత సోషల్ మీడియా లో పోస్ట్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఇతరులకు హాని లేకుండా మరియు మనకు నష్టం జరగకుండా ఉపయోగించడమే బాధ్యతాయుతమైన వినియోగం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ సూర్యనాగి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, అధ్యాపకులు డా కేశవ రావు, శేషయ్య, శ్యామ్, శైలజరాణి, ప్రభావతి, చముందేశ్వరమ్మా శశికిరణ్, రాధాకృష్ణ, లీలావతి, ఈశ్వర్ రెడ్డి, గణేష్ అనిల్ విద్యార్థులు, ఐక్యూఏసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవంలో నాయకులు

హిందూపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



హాజరైన మంగేష్ తదితరులు

లేపాక్షి మండలంలోని కోడిపల్లిలో శ్రీ పార్వతీ సమేత సోమనాథేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా హిందూపురం టిడిపి సీనియర్ నాయకులు మంగేష్, కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్, తదితరుల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి సేవలో పాల్గొన్నారు.

పని ఒత్తిడిలో సచివాలయ ఉద్యోగులు

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలతో విసిగి వేసారి పోతున్న సచివాలయ ఉద్యోగులు

కంబదూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

కంబదూరు మండలంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తీవ్ర పని ఒత్తిడిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ద్వారా భారీ భారం పడుతోందని సచివాలయ ఉద్యోగులు చెప్పకనే చెబుతున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 265 క్లస్టర్లు, 16 సచివాలయాలు ,115 మంది ఉద్యోగులు ఉండగా ప్రతి సచివాలయంలో సిబ్బంది కొరత స్పష్టంగా కనిపిస్తోంది.సచివాలయాల్లో అవసరమైన స్థాయిలో ఉద్యోగులు లేకపోవడంతో, సర్వేల భారం అంతా ఒకరు లేదా ఇద్దరు సిబ్బంది పైనే పడుతోందని సచివాలయ ఉద్యోగులు వాపోతున్నారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించడం, ఆన్ లైన్‌లో నమోదు చేయడం, సమయ పరిమితిలో పూర్తి చేయాల్సిన లక్ష్యాలు ఇవన్నీ కలిసి మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయని అంటున్నారు. ఇప్పటికే వాలంటరీ వ్యవస్థను ప్రభుత్వం తొలగించడంతో, గతంలో వాలంటీర్లు నిర్వహించిన ఫీల్డ్ పనులు కూడా ఇప్పుడు సచివాలయ సిబ్బంది పైనే పడుతున్నాయి. 265 క్లస్టర్ల పరిధిలో ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉండగా రోజంతా ఫీల్డ్ లో గడపాల్సి వస్తోంది. సెలవులు లేకుండా, నిరంతర పర్యవేక్షణ మధ్య పని చేయడం తీవ్ర అలసటకు దారి తీస్తోందని వారు ఆవేదన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సచివాలయ ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సంఘటనలు సచివాలయ సిబ్బందిలో భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి. పని ఒత్తిడిని తట్టుకోలేక మానసికంగా కుంగిపోతున్నాం అని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. మండలంలోని పలు సచివాలయాల్లో ఉన్న సిబ్బంది కొరతను భర్తీ చేసే విధంగా జిల్లాస్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని,సర్వేల లక్ష్యాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ధేశించాలని, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని ప్రభుత్వాన్ని సచివాల య ఉద్యోగులు కోరుతున్నారు. పని ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకోకపోతే సచివాలయ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ప్రజలకు సేవలు అందించే వ్యవస్థలోనే సిబ్బంది మానసిక ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మండల వాసులు అభిప్రాయపడుతున్నారు.

నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పాలి

రాయదుర్గం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాల వెంటనే రద్దుచేసి రైతులకు క్షమాపణ చెప్పిన విధంగానే కార్మికులకు చెప్పాలని కార్మిక కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం కార్మిక వర్గం చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రాయదుర్గం పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు అనుబంధ రంగాలైన అంగన్వాడి మున్సిపల్ ఆశ శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ తదితర రంగాల కార్మికులతో వినాయక కూడలి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టడం జరిగింది. అనంతరం వంశీకృష్ణ అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయం వద్ద గంటపాటు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగో లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని తదితర సంస్థల పరిష్కారాంపై సిఐటియు సీనియర్ నాయకులు నాగరాజు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శివ తదితరులు మాట్లాడారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేసే విధంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని లేని పక్షంలో గతంలో ఇదే మోడీ ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే విధంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతంగం చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మిక వర్గం దశలవారీగా పోరాటాలను కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్మికులు చేపట్టిన సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే ఈ నాలుగు చట్టాలను రద్దుకై కార్మికుల చేసే పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని భవిష్యత్తులో కార్మికులు ఈ చట్టాలకు వ్యతిరేకంగా చేసే పోరాటాలలో సిపిఎం ప్రత్యక్షంగా పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, సిపిఎం డీ. హీరేహళ్ మండల కార్యదర్శి ఎన్ లోకేష్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులుమేరీ గోవిందమ్మ రాధ మున్సిపల్ యూనియన్ నాయకులు రాము ఆదిలక్ష్మి వన్నూరమ్మ సుశీలమ్మ తిప్పేస్వామి మల్లేష్ సిపిఎం నాయకులుమధు తిమ్మరాజు రమేష్ రవి బాబు మరియు ఎస్ఎఫ్ఐ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

రెండు బోర్ బావుల కేబుల్ చోరీ

రొళ్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

చోరీ జరిగిన బోర్‌ను చూపిస్తున్న రైతు దాసప్ప

మండలంలో రెండు బోర్ బావుల కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి కట్ చేసుకుని ఎత్తుకెళ్లారు. స్థానికుల వివరాల మేరకు బిజి హళ్లి గ్రామంలోనీ ఇందిరమ్మ కాలనీలో తాగునీటి బోర్ బావికి అమర్చిన 20 మీటర్లు కేబుల్, రైతు దాసప్పకు చెందిన 20మీటర్లు కేబుల్ వైర్ చోరీ చేసినట్లు స్థానికులు బాధిత రైతులు తెలిపారు. ఈ చోరీతో తిరిగి పంటలకు నీరు పెట్టాలంటే మళ్లీ ప్రతి మోటారుకు రూ.5వేలు వరకు ఖర్చుచేసి కేబుల్ వైరు కొనాల్సి వస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసులు రాత్రి సమయాల్లో గట్టి నిఘాపెట్టి దొంగలను పట్టుకుని కేబుల్ వైర్ల చోరీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

-కదం తొక్కిన కార్మికులు

నిరసన తెలుపుతున్న దృశ్యం

చిలమత్తూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, (అనుబంధం) అంగన్‌వాడి, ఆశ, పంచాయతీ కార్మికులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకులు, సబ్ రిజిస్ట్రార్, తహశీల్దార్, పలు ప్రభుత్వ కార్యాలయాలు మూసివేసి సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్మిక హక్కుల పరిరక్షణ, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, సమాన పనికి సమాన వేతనం అమలు వంటి డిమాండ్లతో కార్యకర్తలు నినాదాలు చేశారు. తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వెంకటేష్, రామచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విబి రాంజీ పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ సమ్మె నిర్వహిస్తున్నామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుధాకర్, అంగన్‌వాడి వర్కర్స్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి శోభారాణి, ఈశ్వరమ్మ, రామతులసి, శారద, షాహీర, తులసి, పుణ్యవతి, నాగరత్న, ఆశ, కార్మిక సంఘం నాయకులు లక్ష్మి, శోభ, అరుణ, వరలక్ష్మి, రెడ్డమ్మ, నరసింహ, నారాయణప్ప, నాగరాజు, గోపాలప్ప, నాగమణి, వేణు, అశ్వర్థరెడ్డి, రజియమ్మ, రాధిక, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

లేపాక్షిలో సార్వత్రిక సమ్మె విజయవంతం

-ప్రభుత్వ కార్యాలయాల సంపూర్ణ బంద్

ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

లేపాక్షి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రమైన లేపాక్షిలో బ్యాంకులు, సచివాలయాలు, మండల పరిషత్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, సర్ డేనీమ్ కర్మాగారంలను సిపిఐ నాయకులు పూర్తిగా మూసి వేయించారు. ఉదయం సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో లేపాక్షి నంది విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిపిఐ నాయకులు శివప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు కలరాసే విధంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ప్రతి కార్మికుడికి కనీస వేతనం 30 వేలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ, తదితర వాటిలోని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. కౌలు రైతుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ టైం స్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, నాగరాజు, వెంకటేషప్ప, తుల్జార్, రోజా, సుమన్, నరసింహారెడ్డి, ఏఐటియుసి మండల కార్యదర్శి గోవిందు, బాలు, మారయ్య, అనిత, ఆదిలక్ష్మమ్మ, రుక్మిణి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

తాహశిల్దార్‌ను సన్మానించిన టిడిపి నేతలు

రొళ్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

తాహశిల్దార్‌ను సన్మానించిన టిడిపి నేతల దృశ్యం

మండలంలో నూతన తహసీల్దార్గా చంద్రశేఖర్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు.ఈ మేరకు గురువారం స్థానిక టిడిపి నాయకులు తాహశిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని తాహశీల్దార్ ను కోరినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్, కృష్ణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ట్రాక్టర్లకు డీజిల్, నిర్వహణకు రూ.లక్షల్లో ఖర్చులా..?!

- లెక్కలు చూపేంతవరకు బిల్లులు ఆమోదించమన్న వార్డు సభ్యులు - పబ్లిక్ పర్పస్ స్థలాలకు కనీసం కంచెలు ఏర్పాటు చేయాలని డిమాండ్- ఖర్చు చేసిన డబ్బులకు బిల్లుల ఆమోదానికి కొనసాగిన సాధారణ సమావేశం

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో జరిగిన సాధారణ సమావేశం దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ట్రాక్టర్లకు డీజిల్, నిర్వహణకు లక్షలాది రూపాయలు ఖర్చు అయినట్లు చూపితే ఆమోదించే ప్రసక్తే లేదని ప్రతి ఖర్చుకు సంబంధించి బిల్లులు చూపాలని వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, ఎం.రామాంజినేయులు కోరారు. డీజిల్‌కు లక్షల్లో, పంక్చర్లు, మైనర్ రిపేర్లకు వేలల్లో ఖర్చు ఎలా అవుతుందని ప్రశ్నించారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ ్మద్ రఫీ ఆధ్వర్యంలో పంచాయతీ సాధారణ సమావేశం జరిగింది. సమావేశంలో అజెండాలో పంచాయతీ నుండి వివిధ పనులకు చేసిన ఖర్చులను ఆమోదించుకోవడం, భవన నిర్మాణాల అనుమతులు కోరుతూ ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్ ద్వారా ఇచ్చిన మంజూరు ఉత్తర్వులను ఆమోదించే విషయం మినహా ప్రజల అవసరాల కోసం మౌళిక వసతుల కల్పన, ఇతరత్రా పనుల ప్రస్తావనే లేకపోవడం అందరినీ ఆశ్యర్యానికి గురి చేసింది. నిబంధనల మేరకు పంచాయతీకు చివరి సాధారణ సమావేశం అజెండాను కేవలం ఖర్చుల పద్దుల ఆమోదానికి అన్నట్టు రూపొందించడంపై విమర్శలు వినిపించాయి. పంచాయతీకు చెందిన పబ్లిక్ పర ్పస్ స్థలాలు ఆక్రమణలు జరుగుతున్నాయని కనీసం స్థలాల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని వార్డు సభ్యుడు పి.నిర ంజన్‌గౌడ్ కోరారు. షిరిడిసాయి నగర్‌లో విలువైన పంచాయతీ స్థలంలో ఉందని అక్కడున్న షెడ్‌ను తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. పంచాయతీకు ఆదాయన్నిచ్చే టెండర్ల అప్లికేషన్ ఫీజును 100 రూపాయల నుండి 2,000 రూపాయలుగా నిర్ణయించాలని వార్డు సభ్యులు మీనుగ రవి, పి.శర్మస్ తదితరులు కోరారు.

కదం తొక్కిన కార్మిక సంఘాలు

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

వినోద్ ఆధ్వర్యంలో ర్యాలీ

తూముకుంట లో ర్యాలీ దృశ్యం

కార్మిక కర్షక ఉద్యోగ రంగాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా గురువారం బంద్ కు పిలుపు ఇచ్చిన క్రమంలో హిందూపురంలో ర్యాలీలు నిర్వహించారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో పట్టణం లోని ఇందిరాపార్క్ నుండి చిన్న మార్కెట్, పరిగి బస్టాండ్ మీదుగా ర్యాలీ చేశారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్‌కుమార్, జిల్లాకోశాధికారి డి.బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఏజెంట్లుగా మారి పని గంటలు పెంపును నిరసిస్తూ నూతనంగా తెచ్చిన కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, స్కీంవర్కర్లను ప్రభుత్వఉద్యోగులుగాగుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదులక్షలుకల్పించి, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు. ఆర్పీలకు సమానపనికి సమానవేతనంఇవ్వాలని నూతనంగా తెస్తున్న బుక్కు కిపార్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోజుకు 12 గంటలు పనిచేయడంవల్ల కార్మికుల ఆరోగ్యంప్రమాదంలో పడుతుందన్నారు. అదేవిధంగా తూముకుంట పారిశ్రామిక వాడలో కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎల్ ఐ సి కార్యాలయం వద్ద ఏజెంట్ లు నిరసన నిర్వహించారు.

గుక్కెడు నీటికై అల్లాడిపోతున్నాం.. అసంపూర్తిగా పైప్‌లైన్లు వేస్తే ఎలా..?!

-కొలిమి లేఅవుట్ జగనన్న కాలనీలో పైప్‌లైన్ పనులను అడ్డుకున్న ప్రజలు-కాలనీ అంతటికీ తాగునీటి సరఫరాకై పైప్‌లైన్లు వేయాలని డిమాండ్-పంచాయతీ కార్యాలయం చేరుకొని ఆందోళన, పరిపాలన అధికారికి వినతి

పైప్‌లైన్ పనులను అడ్డుకొంటున్న కొలిమి లేఅవుట్ స్థానిక ప్రజలు

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

కాలనీ ఏర్పడి దాదాపు నాలుగు కావస్తుండగా గుక్కెడు తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతుంటే ఇప్పుడు తాగునీటి సరఫరా కోసమంటూ అక్కడక్కడగా పైప్‌లైన్లు వేసి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని కాలనీ అంతటికీ తాగునీటి పరఫరాకై పైప్‌లైన్లు వేయాల్సిందేనని పట్టణంలోని కొలిమి లేఅవుట్ జగనన్న కాలనీలో జరుగుతున్న తాగునీటి

పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీకు సమస్యను వివరిస్తున్న దృశ్యం

పైప్‌లైన్ ఏర్పాటు పనులను ఆ కాలనీ ప్రజలు అడ్డుకున్నారు. గత కొన్ని రోజులుగా కాలనీలో కొంత భాగానికి తాగునీటి సరఫరాకై నూతన పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయ

నాగుల కట్టకు ప్రత్యేక పూజలు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

హమాలికాలనిలో నాగుల కట్టను ప్రతిష్టించిన కాలనివాసులు

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని హమాలి కాలనిలో ఉన్న పురాతనమైన నాగుల కట్ట స్థితిలా వ్యవస్థలో ఉన్న దాన్ని మరమ్మత్తులు చేసి నాగులను ప్రతిష్టించడంతో కాల నివాసులు పెద్ద ఎత్తున పాల్గొ ని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించి నాగులకు కాయ కర్పూ రం సమర్పించి మొక్కలు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాలనివాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కొత్త లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించిన ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్

అనంతపురం, ఫిబ్రవరి12 ప్రభాతవార్త

ర్యాలీలో పాల్గొన్న ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్స్ కార్మికుల హక్కు లను కాలరాసే విధంగా వున్నాయని తక్షణం ఉపసంహరించుకోవాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయబాబు నాయకత్వంలో గురువారం నగరంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్త ంగా కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మెకు పిలుపునివ్వడంతో తాము సంపూర్ణ మద్దతు తెలియజేశామన్నారు. ఇందులో భాగంగా కార్మిక సంఘాల ఆధ్వర్య ంలో అంబేద్కర్ సర్కిల్ నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్‌క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నినాదాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారుడు డాక్టర్ ఎస్.కె.తిరు పాల్, ఉపాధ్యక్షుడు కె.ఆర్.సురేష్ బాబు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగపు నాయకుడు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో ముందుకెళ్తున్న పూల రమణ మరింత ఉన్నతంగా ఎదగాలి

- ఘనంగా జనసేనపార్టీ నేత పూల రమణ జన్మదినోత్సవ వేడుకలు

పామిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

పూల రమణ జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న కత్రిమల సుబ్బు.

రాజకీయ విషయాల్లో చక్కటి అవగాహన, పరిజ్ఞానం ఉన్నటు వంటి పూల రమణ మెగాస్టార్ చిరంజీవి వీరాభిమానిగా జనసేన పార్టీని బలోపేతం చేయటంలో నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని ఆయన రాజకీయంగా మరింత ఉన్నతంగా ఎదగాలని ఆపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు ఆకాంక్షించారు. జనసేనపార్టీ గుంతకల్లు నియోజకవర్గ సీనియర్ నాయకులు పూల రమణ జన్మోదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆపార్టీ నాయకులు కత్రి మల సుబ్బు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని శ్రీ పంచముఖ ఆంజ నేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన జనసైనికులు కేక్‌ను కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా కత్రిమల సుబ్బు మాట్లాడుతూ కొన్నేళ్ళుగా చిరంజీవి కుటుంబానికి విధేయులుగా ఉం టున్న పూల రమణ జనసేనపార్టీ ఆవిర్భావం నుండి పార్టీ నిర్మాణంలో క్రీయాశీల కంగా వ్యవహరించి ఎలాంటి పదవులను ఆశించకుండా నిజాయి తీకి నిలువెత్తు రూపంగా నిలుస్తున్నారని కొనియాడారు. పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని తెలియజేస్తూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అధినేత పవన్‌కళ్యాన్ ఆశయాలకు అనుగుణంగా ఎన్డీఏని మరోసారి అధికా రంలోకి తీసుకురావటమే మా లక్ష్యం అన్నారు. పార్టీ నిర్మాణానికి అహర్నిశలు శ్రమిస్తూ కార్యకర్తల సంక్షేమానికి పాటుపడు తున్న పూల రమణకు దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని దేవుణ్ణి వేడుకుం టున్నట్టు వెల్లడించా రు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు వద్దే రాము, షేక్షా వలి, జమీర్, భాజా, లక్ష్మణ్, ఆటో సిద్ద, రవి, ఆపార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

15న మహా శివరాత్రి ఉత్సవం

- శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ ఈఓ క్రిష్ణయ్య

పామిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఈఓ క్రిష్ణయ్య

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో స్వస్తశ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ బహుళ త్రయోదశి ఉపరి చతుర్ధశి ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య గురు వారం 'ప్రభాతవార్త' ద్వార తెలిపారు. వేకువజామున గణపతిపూజ, పుణ్యా హవాచనము ఏకవారదశవార రుద్రాభిషేకం అనంతరం స్వామి వారి దర్శనం మద్యాహ్నం మహా న్యాసపూర్వక ఏకవారదశవార రుద్రాభిషేకం స్వామి వారి ప్రత్యేక అలంకరణ దివ్య దర్శనం రాత్రి శ్రీ ప్రసన్న పార్వతీ భోగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం జరుగుతుందన్నారు. భక్తులు హాజరై స్వా ముల వారిని దర్శించుకుని పూజలు చేపడుతూ తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ స్వాముల వారి కృపకు పాత్రులు అవ్వాలని ఆయన కోరారు.

రెసిడెన్షియల్ శిక్షణకు టీచర్లు లేరు...!

(మొదటి పేజీ తరువాయి)

సోమలాపురం, నార్పల ఎస్సీ బాయ్స్ హాస్టల్స్ లో పదో తరగతి విద్యార్థులను జాయిన్ చేపిస్తున్న ఎంఈఓలు, హెచ్ఎంలు

31,931 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. అందులో 19147 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో చదువులో వెనుకబడిన సి,డి గ్రేడ్ విద్యార్థులు 6015 మందిని విద్యాశాఖ గుర్తించింది. అలాగే దీర్ఘకాలికంగా పాఠశాలలకు రాని విద్యార్థులు 365 మంది విద్యార్థులను గుర్తించారు. మొత్తం 6380 మంది విద్యార్థులకు స్థానిక కేజీబీవీలు, హాస్ట ల్స్ లో ఈనెల 10వ తేదీ నుండి మార్చి పదవ తేదీ వరకు రెసిడె న్షియల్ తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. తరగతులకు జాయిన్ అయిన ఒక విద్యార్థికి నెలకు రూ. 1600 లను చెల్లించనుంది.

ఇప్పటికీ జాయిన్ అయింది 767 మందే :

ఈనెల 10వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు కేజీబీవీలు, హాస్టల్స్ లో నెల రోజులపాటు జరిగే రెసిడెన్షియల్ శిక్షణ శిక్షణ తరగతులకు 6380 మంది విద్యార్థులను జాయిన్ చేయించాల్సిన బాధ్యత జిల్లా విద్యాశాఖ అధికారులదే. ఇప్పటికి రెసిడెన్షియల్ తరగతులు ప్రారంభమై మూడు రోజులు గడుస్తున్నప్పటికీ కేవలం 767 మంది విద్యార్థులను మాత్రమే జాయిన్ చేపించడం జరిగింది. అందులో కేజీబీవీల్లో 330 మంది, ఎస్సీ హాస్టల్ లో 170 మంది, ఎస్టీ హాస్టల్ లో 81, బీసీ హాస్టల్ లో 182 మంది మొత్తం 767 మంది విద్యార్థులు మాత్రమే జాయిన్ అయ్యారు. ఇంకా 5613 మంది విద్యార్థులను జాయిన్ చేపించాల్సి ఉంది. మిగిలిన విద్యార్థులను జాయిన్ చేపించడానికి జిల్లా,మండల విద్యాశాఖ అధికారులు, హై స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు కస్తీ పడుతున్నారు.

హాస్టల్లో జాయిన్ అయిన విద్యార్థులకు బోధన లేదు :

రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు ప్రారంభమై మూడు రోజులు అవుతుంది. కేజీబీవీల్లో జాయిన్ అయిన విద్యార్థినీలకు అక్కడ పనిచేసే సబ్జెక్టు టీచర్లు బోధిస్తున్నారు. కానీ ఇప్పటివరకు హాస్టల్స్ లో జాయిన్ అయిన బాలుర విద్యార్థులకు బోధించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు టీచర్లను కేటాయించకపోవడంతో బోధన ప్రారంభం కాలేదు. అంతేకాకుండా రెసిడెన్షియల్ శిక్షణ తరగతులకు జాయిన్ అయిన విద్యార్థులకు విద్యాశాఖ ఒక్కొక్కరికి రూ.1600 లు చెల్లిస్తామని ఉత్తర్వులలో పేర్కొనకుండా....కేవలం మౌఖిక ఆదేశాలు ఇవ్వడం గమనార్హం.

మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుని చేతిలో కీలుబొమ్మగా మారింది

కౌలు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య

నార్పల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

నార్పల. సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మండల కేంద్రంలోని సిఐటియు, కెవిపిఎస్, అంగన్వాడి, ఆశ, చేనేత, వ్యవసాయ కార్మిక, పారిశుద్ధ్య, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఉద్యమకారులు గూగూడు రోడ్డు మీదగా ర్యాలీ నిర్వహించి గాంధీ సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, బాల రంగయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. కార్మికులు మరియు రైతుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ యూనియన్ నాయకులు బాలాజీ నాయక్, శ్రీనివాసులు అధ్యక్ష కార్య దర్శులు. అంగన్వాడి యూని యన్ అధ్యక్ష, కార్య దర్శులు శ్రీదేవి, రేణుక. ఆశ యూని యన్ అధ్యక్ష కార్యదర్శులు అంబికా, రామాంజనమ్మ, లక్ష్మీనారాయణమ్మ. ఏపీ ఎన్జెఎం జేఏసీ నాయకులు రామలింగ. ఎర్రి నాగప్ప వ్యవసాయ కార్మిక సంఘం. మండల కార్యదర్శి ప్రభాకర్, రామాంజనేయులు చేనేత కార్మిక సంఘం. ఐద్వా మహిళా సంఘం దేవమ్మ, ఆశ అంగన్వాడి వర్కర్స్, పంచాయ తీ వర్కర్స్ వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాలు

కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి సీఐటియు - కేంద్ర నియంతృత్వ పాలన నశించాలి - రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు !

రాప్తాడు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

కార్మిక చట్టాలు రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటుదర కల్పిం చాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డునీ పునరుద్ధరించాలని కార్మిక కర్షక సంఘాల పిలుపు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో గురువారం 44 వ జాతీయ రహదారి నుండి కార్మికులు పెద్దఎత్తున ర్యాలీగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం నియంతృతం పాలనతో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి వాటి స్థానాలలో పని గంటకు పెంచుతూ నాలుగు లేబర్ కోడ్లను ఎటువంటి హక్కులు లేకుండా తీసుకువచ్చిందని అన్నారు. ఈ లేబర్ కోడ్‌ల ను వెంటనే వెనక్కి తీసుకొని వారు డిమాండ్ చేశారు. రైతులకు అందించే ఎరువులపై సబ్సిడిని తగ్గించి, గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం సంస్థలను కార్పొరేట్లు దారాదత్తం చేస్తూ దేశంలోని యువతను నిరుద్యోగు లుగా మారుస్తుందన్నాయి. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించాకుండా రాష్ట్రానికి అన్యాయం చేసిన రాష్ట్రలోని పాలక పార్టీలు నోరు మెదపక పోవడం సిగ్గుచేటని అన్నా రు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతలయ్య, నాయకులు పుష్ప రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్, మహేష్, శాంతి, రాజు, పవన్, నాగేంద్ర, అంగన్వాడి కార్మికులు విజయలక్ష్మి, వరలక్ష్మి, సరస్వతి, రేణుక, ఓబులమ్మ, ఆశ వర్కర్లు నాగేంద్రమ్మ, చంద్రకళ, అనిత, అరుణ, తదితరులు పాల్గొన్నారు .

రక్తదానం చేద్దాం మరొకరి ప్రాణాలు కాపాడుదాం..! - ఎస్‌విఐటి కళాశాల యాజమాన్యం..!

రాప్తాడు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రక్తదాన సర్టిఫికెట్లను చూపుతున్న దృశ్యం

మండల పరిధిలోనే హంపాపురం సమీపాన ఉన్న స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎస్‌విఐటిలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు క్రమశిక్షణతో రక్తదాతలకు అవసరమైన సౌకర్యాలను కల్పించింది. ఈ సందర్భంగా కళాశాల యాజ మాన్యం వారు మాట్లాడుతూ..అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడుదామని అన్నారు. అదేవి ధంగా రక్తదానం వంటి గొప్ప కార్యంలో భాగస్వాములైన విద్యార్థులను అభినందించారు. ఒకరు ఇచ్చే రక్తం మరొకరి జీవితాన్ని కాపాడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజమాన్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ఘనంగా నిర్వహించండి

- రాష్ట్ర ముతవలీల అధ్యక్షులు కే.ఎం షకీల్ షఫీ

అనంతపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త బ్యూరో

ఉత్సవాలను నిర్వహించే పెద్దలతో మాట్లాడుతున్న షకిల్ షఫి

ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు నిర్వహించే అక్కమ్మ, ఆలమూరప్ప, పెద్దయ్య, రామయ్య, సీనయ్య ప్రత్యేక ఉత్సవాలు పూజలు ఘనంగా జరుపుకో వాలని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు షకిల్ షఫి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఉత్సవాలను నిర్వహించే ప్రదేశానికి వెళ్లి ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలమూరు గ్రామములో గత 80 సంవత్సరాలుగా శివరాత్రి రోజు మా వంశీయులకు చెందిన, దేవాలయ భూములలో ఉన్న అక్కమ్మ, ఆలమూరప్ప, పెద్దయ్య, రామయ్య, సీనయ్య ప్రత్యేక ఉత్సవాలు పూజలు జరుగునన్నారు. ఈ దేవాలయాలు ఆలమూరు గ్రామంలో ఉన్నా కూడా రాప్తాడు నియోజకవర్గంలోని కురుబ కులానికి చెందిన వేలాది మంది భక్తులు ఇచ్చట ప్రార్థనలు చేస్తారన్నారు. పూజారులు, భక్తుల, గ్రామ ప్రజలు విన్నపము మేరకు ఈ దేవాలయాలకు వాస్తుకు సంబంధించి కావలసిన స్థలాన్ని షకిల్ షఫీ తన భూమిని గుడికి కొరకు దానంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. అనేక మంది కురుబ కులస్తులు, నలుమూలల నుంచి వచ్చే భక్తులు, మత పెద్దలు, పూజారులు రాజహంస శ్రీనివాసులు సహకారముతో ఆలమూరు గ్రామము సుబ్బారెడ్డి, పోతన్న, పేట రామచంద్ర, నాగేంద్ర, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఘనంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

దేవాదాయం..పరాధీనం..!

అప్పటి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి హయాంలో ఆక్రమణలకు అడ్డుకట్ట వేసే యత్నం

ఇటీవల రెవెన్యూ అధికారులకు విన్నవిస్తున్న ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం

వందల ఏళ్లుగా భక్తుల విశ్వాసానికి ప్రతీక ఈ ఆలయం

(మొదటి పేజీ తరువాయి) ఆలయ భూములన్నీ అన్యాక్రాంతం కావడమే ప్రధాన కారణం. 339.15 ఎకరాల్లో దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతితో 55.95 ఎకరాలు విక్రయించినట్లు, ఇళ్ల పట్టాలకు 16.42 ఎకరాలు ఇచ్చినట్లు, అర్చకుల ఆధీనంలో 13.72 ఎకరాలున్నట్లు, కౌలుకు 58.60 ఎకరాలు ఇవ్వగా రూ.45,300 లు సొమ్ము అందుతున్నట్లు దేవదాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇక 41.68 ఎకరాలు బంజరు భూమిగా ఉందని, మరో 152.78 ఎకరాల ఆలయ భూమి 57 మంది చేతిలో బందీగా ఉందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వీటిని ఆక్రమణల చెర నుంచి విడిపించమని దేవదాయ శాఖ అధికారులు పదేళ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ సామాన్య రైతుల్లా తిరుగుతున్నా వారు చెవికెక్కించుకోవడం లేదు. గతంలో ఈ 57 మందికి రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేయడంతో యథేచ్ఛగా అనుభవించుకుంటున్నారు. వాటిని రద్దు చేసే దిశగా రెవెన్యూ శాఖ దృష్టి పెట్టడం లేదని

దేవాదాయ శాఖ పదే పదే ఆరోపిస్తూ యాడికి రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తోంది.

ఃరెవెన్యూ దయ..దేవాదాయ ప్రాప్తం..!

అన్యాక్రాంతమైన ఆలయ భూములను కాపాడాలని, అక్రమ పాసు పుస్తకాలను రద్దు చేయాలని ఏళ్లుగా దేవాదాయ శాఖ అధికారులు తహసీల్దార్, ఆర్డీవో స్థాయి అధికారులకు విన్నవిస్తూనే ఉన్నారు. 2016 నుంచి ఆ ప్రయత్నాలు మరింత గట్టిగా సాగుతున్నా రెవెన్యూ శాఖ స్పంచడం లేదనే విమర్శలున్నాయి. 2014-2019 మధ్య కాలంలో దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, సహాయ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులే గాక స్థానిక ఎండోమెంట్ అధికారులు కూడా పూర్తి వివరాలతో పట్టాల రద్దుకు వినతులు అందించారు. అప్పట్లో ఉత్సవాల సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశాల సందర్భంలోనూ అప్పటి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డ దేవదాయ శాఖ అధికారులతో చర్చించి అన్యాక్రాంత భూములను వెనక్కు తీసుకునే ప్రయత్నం గట్టిగా చేయాలని సూచించారు. ప్రస్తుత ఉత్సవాల సందర్భంగా కూడా ఆయన ఆలయ భూముల అన్యాక్రాంతంపై మండి పడు తుండటం విశేషం. ఇప్పటికైనా అన్యాక్రాంత ఆలయ భూముల స్వాధీనం ఒకడుగైనా ముందుకు పడుతుందేమో చూడాలని, రెవెన్యూ దయ..దేవాదాయ ప్రాప్తం అనే దీన స్థితి మారుతుందేమో చూడాలని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ఃపరాధీనం నుంచి స్వాధీనం వైపు..-వన్నూరు స్వామి, దేవాదాయ ఇన్‌స్టెక్టర్, అనంతపురం.

పరాధీనంలో ఉన్న యాడికిలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ భూములను స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. అందులో భాగంగానే ఆలయ భూముల స్థానంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. ఇక నుంచి క్రయ విక్రయాలకు తావు లేకుండా చూస్తాం. అన్యాక్రాంతమైన ఆలయ భూములన్నింటి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, వాటికి మంజూరు చేసిన పట్టాదారు పాసుపుస్తకాల రద్దుకు కూడా ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

హాస్టల్స్ కు టీచర్లను కేటాయిస్తాము : డీఈఓ ఎం. ప్రసాద్ బాబు : రెసిడెన్షియల్ శిక్షణ తరగతులకు 6380 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉంది. తరగతులు ప్రారంభం అయ్యి మూడు రోజులవుతుంది. ఇప్పటికీ 767 మంది మాత్రమే జాయిన్ అయ్యారు. మిగిలిన విద్యార్థులను జాయిన్ చేపించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు,ఎంఈవోలు, హెచ్ఎంలు కలిసి చర్యలు తీసుకుంటున్నాం. కేజీబీవీల్లో జాయిన్ అయిన విద్యార్థినీలకు అక్కడ పనిచేస్తున్న సబ్జెక్టు టీచర్లు బోధిస్తున్నారు. హాస్టల్స్ లో జాయిన్ అయిన విద్యార్థులకు సబ్జెక్టు బోధించడానికి ఇప్పటివరకు టీచర్లు కేటాయించలేదు. శుక్రవారం టీచర్లను కేటాయిస్తాము. ఒక్కో విద్యార్థికి రూ.1600 లు చెల్లిస్తామని మౌఖికంగా ఆదేశాలు వచ్చాయి.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న పట్టించుకోని చంద్రబాబు

- వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నేతలు

కార్మికుల హక్కులను కాలరాస్తూ, కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామికి విధానాలను తీసుకొస్తోందని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబి రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్‌ల కు వ్యతిరేకంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన సమ్మెలో వైసిపి ట్రేడ్ యూ నియన్ నేతలు పాల్గొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయం వద్ద నుంచి వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డితోపాటు వైసిపి నేతలు ట్రేడ్ యూనియన్ నాయకులు ర్యాలీగా టవర్‌క్లాక్ వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలను చేస్తూ రోడ్డుపై బైటాయించారు. అనం తరం ఐక్య కార్మిక సంఘాల నేతల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లా డుతూ.. కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధజంచుకున్న హక్కు లను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తోందని మండి పడ్డారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎంపిలపైనే ఆధారపడి నడుస్తున్నా సిఎం చంద్రబాబు నాయుడు కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించకుండా ఉండకపోవడం సిగ్గు చేటు అన్నా రు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, అనుబంధ సం ఘాల జిల్లా, రాష్ట్ర నేతలు సైఫుల్లా బేగ్, నరసింహులు, పెన్నోబిళేసు, ఉమ్మ డి మధన్‌మోహా న్‌రెడ్డి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, నాగార్జున రెడ్డి, చింత కుంట మధు, టివి టవర్ నగేష్, సాకే చిరంజీవి, మల్లెల వేణుగోపాల్, ట్రేడ్ యూని యన్ నేతలు సంపంగి రామాంజినేయులు, ప్రకాష్, కోటిరెడ్డి, భాజా, అనిల్‌కు మార్‌గౌడ్, వెంకట రెడ్డి, కాకర్ల శ్రీనివాసరెడ్డి పార్టీ నేతలు వెంకటే ష్‌రాయల్, సంజీవరాయుడు, దివాంజి, నాగేంద్ర, గుజ్జల నారాయణ, సంగమేష్, సాకే శంకర్, సర్దార్, శశి, మణికంత, నవీన్‌కుమార్, కృష్ణతేజ, రమణ, హుస్సేన్, చంద్రనా యక్, మధుసూధన్‌రెడ్డి, శ్రీరాములు, పల్లా శ్రీనివాస్, నబి రసూల్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో సీమకు తీరని ద్రోహం..!

(మొదటి పేజీ తరువాయి) బీటీపీ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం వేగంగా సాగుతున్నాయన్నారు. తాజాగా జీడిపల్లి పేరూరు ప్రాజెక్టును కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే వెనుకబడ్డ ప్రాంతాలైన మడకశిర, కుప్పం, పుంగనూరు తదితర ప్రాంతాలకు హంద్రీనీవా జలాలను తరలించడం వల్ల ఆయా ప్రాంతాలు సస్యశ్యామలం అవుతున్నాయన్నారు. ఒకప్పుడు రాయలసీమలో మనుగడ సాగించలేమన్న పరిస్థితి ఉండగా, నేడు ఈ ప్రాంతంలో ఉజ్వలమైన భవిష్యత్తు సాధ్యమని చంద్రబాబు నాయుడు నిరూపించారన్నారు. రాయలసీమకు కియా కార్ల పరిశ్రమ రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. కూటమి పాలనలో పారిశ్రామికవేత్తలను ఆకర్షించి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి తీసుకొచ్చి అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారన్నారు. హంద్రీనీవాలో అంతర్భాగమైన 36వ ప్యాకేజ్ పనులను వెంటనే ప్రారంభించాలని, ఉంతకల్

04ATP12_04ATP12.qxd 12-02-2026 PM 11:35 Page 1

పెద్దముష్టూరులో 1,000 సంవత్సరాల క్రితంనాటి సిద్ధేశ్వరాలయం

-మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం - 15న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం - 16న సాయంత్రం రథోత్సవం, 17న లంకాదహనం

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలోగల 1,000 సంవత్సరాల క్రితం చాళుక్యుల కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్న పురాతన సిద్ధేశ్వరస్వామి వారి ఆలయం మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాలకు సర్వాంగ సుందర ంగా ముస్తాబవు తోంది. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘశుద్ధ బహుళ త్రయోదశి మహా శివరాత్రి 15వ తేది ఆదివారం నుండి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణ అంగదాల క్రిష్ణయ్య, అర్చకులు కరణం రామమూర్తి, గ్రామపెద్దలు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అదే రోజు స్వామివారికి అభిషేకాలు, అఖండ భజన అనంతరం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. 17వ తేదీన సోమవారం సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, 18వ తేదీన మంగళవా రం ఆదివారం లంకాదహన కార్యక్రమాలు జరుగుతాయని వారు వివరిం చారు. ఆలయ ప్రాశస్త్యము, చరిత్ర : స్థానికుల ద్వారా తెలుస్తున్న వివరాల మేరకు ఉరవకొండకు 7కిలో మీటర్ల దూరంలో ఉన్న పెద్దముష్టూరు గ్రామం లోని పురాతనమైన సిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని రాయల కాలంలో నిర్మించి నట్లు తెలుస్తుండగా పురావస్తు శాఖ అధికారులు పరిశోధనలు జరిపిన అనంతరం దేవాలయం దాదాపు 1,000 సంవత్సరాల క్రింత చాళుక్యుల హయాములో నిర్మించబడినట్లు నిర్మాణ శైలినిబట్టి తేల్చారు. ప్రధానముగా దేవాలయాన్ని గజాయము అనగా గజలక్ష్మి ఆలయమును నిర్మించారు. దేవాలయము ప్రధాన ద్వారములో గర్భగుడిపైన గజలక్ష్మి బొమ్మలు కనిసి స్తుంది. లక్ష్మి బొమ్మలకు ఇరువైపులా ఏనుగుల ప్రతిమలు కనబడుతాయి. దేవాలయ ప్రధాన ద్వారం ముందు తాబేళు, మొసలిపైన నిలబడిఉన్న దేవకన్యల ప్రతిమలు కనిపిస్తాయి. ఈ ప్రతిమలు చాళుక్యరాజులు నిర్మించిన దేవాలయములలో మాత్రమే అగుపి స్తుంటాయని చెబుతారు. ముఖద్వారం ఇరువైపులా నాలుగు ప్రభలపైన ఒక్కొక్క స్తంభముపై నాలుగు చొప్పున మొత్తము 16 సాలబంజికల ప్రతిమలు చూడవచ్చు. సాలబంజికలు అంటే రాత్రివేళ ఈ ప్రతిమలు జీవము పోసుకొని నృత్యము, గానము, భజనచేసి దైవాన్ని అనందపరు స్తాయని ఇతిహాసం ద్వారా తెలుస్తోందని పరిశీలకులు చెబుతారు. అయితే స్తంభాలు పరిశీలిస్తే ఇలాంటి స్తంభాలు హంపీ విఠలరాయ దేవాలయంలో ఉన్న సరిగమ స్తంభాలను పోలి కనబడుతుండటం విశేషం. దేవాలయం ప్రధాన మంట పము, గర్భగుడి ఈ రెండింటి మధ్య పైకప్పు భాగములో అష్టదళపద్మము కనిపిస్తుంది. ఇలాంటి అష్టదళపద్మాలు కలిగిన దేవాలయా లు రాష్ట్రంలో 8 ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడి గర్భగుడిలో శివలింగము చుట్టూ ప్రదక్షిణలు చేసుకొనే అవకాశము

పెద్ద ముష్టూరులోని 1,000 సంవత్సరాల క్రితంనాటి సిద్ధేశ్వరస్వామి ఆలయం

జిల్లాలోనే అతిపెద్దదైన సిద్ధేశ్వరస్వామి లింగం

ఉండటం అష్టదళపద్మ ప్రతిమలు కల దేవాలయ ములలో మాత్రమే ఉంటుందని అంటున్నారు. దేవాలయ మంట పంలో నాలుగు ప్రధాన స్తాం భాలు కమనీయమైన శిల్పాకృతి గోచరి స్తుంది. ఒక స్తంభం భగీరత తపస్సు, రామచరిత్ర, ఇంకోక స్తంభముపై కృష్ణావతారాము లంకలో రావణుని ఎదుట ఆంజనేయుడు తోక సింహాసనముపై కూర్చోన్న ప్రతిమలు కనబడుతాయి. దేవాలయాన్ని శైవ భక్తులు నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. వైష్ణవ భక్తులపై తమదే పైచేయి ఉండాలని శైవభక్తులు తలచి దేవాలయ ప్రధాన ద్వారం వద్ద విష్ణు-ధనస్సు ఏర్పాటు చేశారు. దేవాలయంలో ప్రవేశిం చాలంటే విష్ణు-ధనస్సుపై పాదం ఉంచి వెళ్లాల్సి ఉంటుంది. విష్ణు- ధనస్సుకు ఇరువైపులా శంకు, చక్రము గుర్తులు స్పష్టంగా అగుపిస్తాయి. దేవాలయము ప్రధాన ముఖద్వారముపై శివపార్వతుల వారి ప్రమథగణాల ప్రతిమలు న్నాయి. దేవాలయ చరిత్ర విషయము కర్నాటక రాష్ట్రం చేళ్ళగురికి ఎరితాత స్వామి జీవిత చరిత్ర ప్రస్తావించబడి ఉండటం మరో విశేషం. ఎరితాతస్వాములవారు ఈ దేవాలయానికివచ్చి ఆలయము ముందు ఉన్న నందిను లేచిరా బసవన్న అని పిలువగా రాతి బసవన్న ప్రాణము పోసుకొని లేచివచ్చి ఆయన వెంట ఆలయము చుట్టూ తిరిగినట్లు చెబుతారు. ఇందుకు నిదర్శనమే దేవాలయము విమాన గోపురము పరిశీలిస్తే పలు ఆసక్తికర విషయములు గోచరిస్తాయి. రాయలవారి కాలములో నిర్మిం చిన ఆలయాల్లో విమానగో పురములు చతురస్ర, దీర్ఘచతురస్రాకారములో ఉంటాయని చాళు క్యుల కాలములో మాత్రమే వృత్తాకారములో నిర్మించారని చెబుతారు. జిల్లాలోనే అతిపెద్దదైన 5.5 అడుగుల ఎత్తుగల శివలింగం ఈ ఆలయంలోనే భక్తులకు దర్శనమిస్తుంది. మార్చి, సెప్టెంబర్ నెలల చివరి వారాల్లో సూర్యకిరణాలు నేరుగా ఆలయంలోని లింగాన్ని తాకడం ఇక్కడ విశేషంగా చెప్పాలి.

పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటి ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చలువ వల్ల ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తికి ప్రపంచ చరిత్ర పటంలో ప్రత్యేక స్థానం ఉందని, అలాంటి పవిత్ర పుణ్య క్షేత్రమైన పుట్టపర్తి ప్రాంతంలో ట్రిపుల్ఐటి ఏర్పాటు చేసేందుకు పుట్టపర్తిలో అన్ని వసతులతో కూడిన సదుపాయాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, త్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయడం వల్ల సత్యసాయి జిల్లాతో పాటు అనంతపురం, కర్నూలు, చిత్తూరు, మదనపల్లి, నంద్యాల, అన్నమయ్య,తిరుపతి జిల్లాలలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందనీ గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోఉన్న ఆరు మండలాలకు కలిపి కేవలం బుక్కపట్నంలో మాత్రమే ఒక డిగ్రీ కళాశాల ఉందని ఇది 2018లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రూ. 3 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. మొదటి విడతలో 50 లక్షలు నిధులు మంజూరు చేయగా ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్మాణ పనులను పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్ల అర్ధాంతరంగా ఆగిపోయిన డిగ్రీ కళాశాల నిర్మాణం పనులు చేపట్టే విధంగా సకాలంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కళాశాల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర విద్య శాఖ మంత్రి లోకేష్ బాబును కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నల కు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు స్పందిస్తూ, పుట్టపర్తి లో త్రిబుల్ ఐటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుళు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్

కదిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

కార్మికులను బానిసలుగా మార్చే లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుళు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం కదిరి పట్టణంలో సిఐటియు, ఏఐటియుసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుళు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబుళు మాట్లా డుతూ.. బ్రిటీష్ కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్‌గా మార్పు చేయడా న్ని అఖిల పక్ష కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తె లేబర్ కోడ్స్‌నురద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారుతారని, ప్రస్తుతం అనుభవిస్తున్న హక్కులను కోల్పోతార న్నారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, జీత భత్యాలు అడిగే హక్కు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి హక్కులను కోల్పోతార న్నారు. గ్రామీణ ఉపాధిహామీ కూలీల కడుపులు కొట్టడానికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని, విబిజి రంజి పథకంగా మార్చిందన్నారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్లకు కొమ్ముకాస్తూ వారి ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను కాలరాస్తు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆరోపించారు.లేబర్ కోడ్స్ అమలు ఆపకపోతే కార్మిక వర్గం మరింత ఉధృత ంగా పోరాడటానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ మాట్లాడుతూ.. పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, యజమానికి విపరీతమైన లాభాలు తీసుకొస్తాయన్నారు. స్వతంత్రం ముందు నుంచి పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేసిన మోదీ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శి ంచారు. స్వాతం త్ర్యం ముందు నుంచి పోరాడి సాధజంచుకున్న కార్మిక చట్టాలనురద్దు చేసిన మోడీ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని, ఇంత వరకు అమలు అవుతున్న కనీస వేతనాల చట్టం, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, సంఘం పెట్టుకునే హక్కులేకుండా చేశ్శారన్నారు. ఈ 11 ఏళ్ల కాలంలో పారిశ్రా మిక వేత్తలకు లక్షల కోట్లు రూపాయలు దోపిచెట్టారని, భూములు, గనులను అంబాని, అదానిలకు కట్టబెట్టారని, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు సమగ్ర చట్టం లేదని, గ్రామీణ ప్రాంతంలో అమలు చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి స్కీంగా మార్చి కేంద్రం ఇచ్చే నిధుల్లో కోత పెట్టారని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపి కూడా మద్దతు తెలుపుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమలుకు సిద్ధం చేసిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సిపిఐ, ఆశావర్కర్లు, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి వర్కర్లు, ఆయాలు, వ్యవసాయ కూలీలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రదర్శన కంటే ముందు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన నిర్వహించి అనంతరం మావన హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎఐటియుసి నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఏఐటియుసి, ప్రజా సంఘాల నాయకులు

సమ్మెలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుళు

సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించండి : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి (కలెక్టరేట్), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఫిబ్రవరి మార్చి నెలల్లో నిర్వహించనున్న ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సంబంధిత అధికారులు సమన్వ యంతో సజావుగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో భాగంగా విద్యార్థులు ఉదయం 8.30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ ద్వారా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య బృందాలు సిద్ధంగా ఉండాలని, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని, అలాగే 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతరులకు మొబైల్ ఫోన్లు నిషేధమని స్పష్టం చేస్తూ, సున్నితమైన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ స్వయంగా సందర్శిస్తారని తెలిపారు. అదేవిధంగా, అన్ని శాఖల్లో ప్రజా సేవలపై మరింత సంతృప్తి సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రేషన్, విద్యుత్, పాఠశాల విద్య, మధ్యాహ్న భోజన పథకం, కాలేజీ విద్య, కాలుష్య నియంత్రణ, గృహ నిర్మాణం (హౌసింగ్), గనుల శాఖల సేవల్లో నాణ్యత, పారదర్శకత, వేగవంతమైన ఫిర్యాదు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి సానుకూల ప్రజాభిప్రాయం పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు అధికారులు జారీ చేసే సూచనలు, మార్గదర్శకాలను పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

హాజరైన సంబంధిత శాఖల అధికారులు

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం విడనాడాలి

- మూడు రోజుల్లో మార్పు వుండాలి - పారిశుద్ధ్య విభాగపు సమీక్షలో కమిషనర్ జస్వంత రావు

అనంతపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం విడనాడి వచ్చే మూడు రోజుల్లో మార్పు ఖచ్చితంగా వుండాలని నగర పరిశుభ్రతకు ప్రజల సహకారం ఎంతో ప్రధాన మని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జస్వంత రావు పేర్కొన్నారు. గురు వారం స్థానిక నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశపు హాలులో ఆయన పారిశుద్ధ్య విభాగపు అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో సూపరింటెండెంట్ ఇంజనీరు రాజశేఖర్, ఇన్‌ఛార్జ్ ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసింహాతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారి శుద్ధ్య పరిస్థితులపై ఆరా తీస్తూ, ఇంటింటి చెత్త సేకరణ, చెత్తను ఎప్పటికప్పుడు తరలించడం, కార్మికులు సకాలంలో విధులకు హాజరు వంటి అంశా లపై సుధీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా ప్రధాన రహదారుల్లో చెత్తను శుభ్రం చేయడం, డివైడర్ల మధ్యలో పిచ్చి మొక్కలు తొలగింపు పక్కాగా వుం డాలన్నారు. ప్రతి స్వర్ణ వార్డు శానిటేషన్ సెక్రటరీ ప్రత్యేక దృష్టి సారించి వారి పరిధిలో పారిశుద్ధ్యం సక్రమంగా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మురికికాలువలు, నీరు నిల్వ వుండే ప్రాంతాలతో పాటు ప్రధాన మురికి కాల్వలైన నడిమివంక, మరువ వంకల్లో మురికినీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్క రించాలని, నగర పరిశు భ్రతలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని, చెత్త ను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తను తరలించే వాహనాల్లో ప్రజలు వేసి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

పారిశుద్ధ్య సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్, ఎస్ఈ, ఇన్‌చార్జ్ ఎంహెచ్ఓ,

హాజరైన అధికారులు

కేంద్ర విధానాలపై అనంతలో కదం తొక్కిన కార్మికలోకం

(మొదటి పేజీ తరువాయి) సిఐటియు జిల్లా నాయకులు ముత్తూజు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ముందుగా మాట్లాడుతూ.. కార్మికులు దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించిన నాలుగు లేబర్ చట్టాలను అమలు చేస్తున్న పేరుతో కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని డి.జగదీష్ తీవ్రంగా విమర్శించారు. ప్రజల హక్కులను హరించే విధానాలను కొనసాగిస్తే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. శ్రామికులు, రైతు కూలీలు రెండు పూటలా కడుపునిండా భోజనం చేయగల పరిస్థితులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న ఆయన, దేశంలో పండే ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా విదేశాల నుంచి దిగుమతులు చేయడం రైతుల ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలు కొనసాగుతున్నాయని, రాష్ట్రం 40 శాతం - కేంద్రం 60 శాతం భారం భరించాలనే విధానాలు రాష్ట్రాలపై ఆర్థిక ఒత్తిడి పెంచుతున్నాయని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి విధానాలు రాష్ట్ర ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టినా కూడా కొన్ని ప్రభుత్వాలు కేంద్రానికి వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన కేంద్రం పార్లమెంటులో కీలక అంశాలపై చర్చకు ముందుకు రాకుండా తప్పించుకుంటోందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలు, ఇతర విధానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం, బ్యాంకులను ప్రైవేటు పరం చేసే ప్రయత్నాలు ప్రజా సంపదను కార్పొరేట్లకు అప్పగిం చడమేనని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని కాగ్ నివేదికలు వెల్లడించాయని పేర్కొన్నారు. రైతులను ఇబ్బందుల్లోకి నెట్టే విధంగా నల్లచట్టాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంస్థలు కలసి సమరశీల పోరాటాలకు సిద్ధమవుతున్నాయని, కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని జగదీష్ స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ గత 11 సవంత్సరాల పాటు అధికారంలో నున్న ఎన్డీయే ప్రభుత్వం కోట్లాది రైతు, కార్మికులకు చెందిన చట్టాలను నిర్విరామ చేసి బిజెపి అనుకూల బడా పారిశ్రామిక వర్గాలకు అనుగుణంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోర్టు చట్టాలను తెచ్చి కార్మికులను బానిసలుగా చేస్తున్న నరేంద్రమోడి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జాఫర్ పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయ ణస్వామి మాట్లాడుతూ.. శ్రామికులకు, రైతు కూలీలు రెండు పూటలా కడుపునిండా భోజనం చేసే భాగ్యం కలగకుండా కేంద్రం కుట్రపన్నిందన్నారు. దేశ ప్రజలు సమైక్యంగా ఎదుర్కోవాలన్నారు. సిపిఐ సహాయ జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ.. భారతదేశంలో పండే ధాన్యం కొనకుండా విదేశాలనుండి ధాన్యం దిగుమతి చేసుకుంటున్నారు. రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం 11 సవం త్సరాలుగా నిర్లక్ష్య ంగా వ్యవహరిస్తోందని అదేవిధంగా మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడంతో రైతులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మల్లికార్జున ఆరో పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతి రేక విధానాలు తీసుకొ చ్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెడితే సహించేదిలేద న్నారు. జిల్లా సహాయ కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని రాజకీయ పార్టీలు, ఎన్జీఓ, కార్మిక సంఘాలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేస్తుంటే నరేంద్ర మోడీ లెక్క చేయకపోవడం దేశ ప్రజలు చేసుకొన్న దురదృష్టకరమన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి.సి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కార్మిక, కర్షక వివిధ రంగాలకు చెందిన అసంఘటిత కార్మికులు దేశ వ్యాప్తంగా ఎన్డీయే ప్రభుత్వం చేపట్టే వ్యతిరేక విధానాలను నిరసిస్తుంటే రాష్ట్రంలో నున్న కూటమి పెద్దలు పట్టునట్లు వున్నారని ఈ ఉద్యమాన్ని చూచి కళ్లు తెరవాలని రమేష్ కోరారు. నగర మేయర్ వసీమ్, డిప్యూటీ మేయర్ వాసంతి, వైఎస్ఆర్ టి యు నాయకులు కొర్రపాడు హుస్సేన్, వైసీపీ యువజన నాయకులు పెన్నా ఓబులేసు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, ఏఐఎఫ్‌టియు నాయకులు చంద్రశేఖర్, నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, ఎ.పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య బి. రమణయ్య, జి.సంతోష్ కుమార్, రాజేష్, కుల్లాయిస్వామి, చెన్నప్ప యాదవ్, చిరం జీవి, పెదిదయ్య, వై.ఎల్ రామాంజనేయులు,నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు, గొర్రెల పెంపక దారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోతలయ్య, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్, బికెఎస్ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి సి.రాజు, మున్సిపల్ వర్కర్స్ యుని యన్ నాయకులు శివక్రిష్ణ, సిపిఐ నగనా యకులుకె.అలిపీరా,ఎలుట్ల నారాయణస్వామి చందు ,భాషా, గాదిలింగ, జయలక్ష్మి, జానకి టివి టవర్ శ్రీనివా స్, ఏఐవైఎఫ్ శ్రీనివాస్, ఆనంద్, రహంతుల్లా, యశోదమ్మ, సుందరాజ్, ఆచారి,బికెఎస్ మండల సహాయ కార్యదర్శులు రామంజి, ఆనంద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనే యులు, నగర అధ్యక్షులు మంజునాథ్, నాయకులు సమీర్ సాయి కార్తీక్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

టవర్‌క్లాక్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నేతలు

పలు ప్రభుత్వ కార్యాలయం లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

- పలు భూ సమస్యలపై గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు వినతులు .గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్ శ్యాంప్రసాద్

నల్లచెరువు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త,

ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని సచివాల యం-1లో తహసీల్దార్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వైవిఎస్ శర్మ, హాజరయ్యారు. వీరిని మేజర్ పంచాయ తీ సర్పంచ్ పజరత్నమ్మ సగౌరవంగా పుష్పగుచ్చాలతో ఆహ్వానించిన స్వాగతం పలికారు గ్రామసభలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు భూ వివా దాలు, పట్టాదార్ పాస్‌బుక్స్ సమస్యలు, మిగులు భూములు, ఆన్‌లైన్ రికా ర్డుల లోపాలు, వారసత్వ నమోదు పచ్చిక బయలు, వంక, పరంపోవు, చెరు వు గ్రామకంఠం ఆల స్యం తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఫిర్యాదును స్వయంగా విన్న కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నిస్తూ తక్షణ పరిష్కారానికి గడువులు విధించారు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామసభల ద్వారానే సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. భూ రికార్డుల్లో అవకతవకలకు తావులేకు